కొన్ని వ్యవహారాల్లో మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. వృత్తిలో అనుకూలత లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మూలా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మకరం

రాబడిపై మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలు వింటారు. ఖర్చు కాస్త పెట్టాల్సి వస్తుంది. శ్రవణ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కుంభం

వ్యాపారంలో ప్రయోజనంలేని శ్రమకు గురికాగలరు. సహకారంలో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది. అందోళన కలుగుతుంది. పూర్వ భాద్రా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వృత్తిలో శ్రమ మీద అనుకూలత ఏర్పడుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. బంధుమిత్రులను కలుస్తుంటారు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

—మ ప్



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఈనెల 18 వ తేదీన న్యూఢిల్లీలో ఆసియా—ఆఫ్రికా న్యాయసంహోవరిషం 9 వ సమావేశాన్ని ప్రారంభించారు.

సత్తెనపల్లిలో బ్యాడ్మింటన్ పోటీలు

రెండవ రోజు ఫలితాలు

సత్తెనపల్లి, డిశంబరు 25: ప్రజనట సింహరావు స్మారక బలిబ్యాడ్మింటన్, క్యారంమ్స్ పోటీలలో రెండవ రోజు ఫలితములు: (మొదటి పేర్లు విజేతలవి.)

బ్యాట్ మింటన్ ఫైన్స్:—(మొదటి రవుండు) పిబయుశ్రీ, సత్తెనపల్లి—వెంకటేశ్వరాబాలీ బ్యాట్‌మెంట్, 'ఏ, నర్సరావుపేట 23—29, 29—20, 29—28.

శ్రీ వెంకటేశ్వరా బాలీ బ్యాట్‌మింటన్ క్లబ్—ఫైన్ (ఫ్రండ్స్) అసోసియేషన్, మంగళగిరి (వార్ వోవర్) ఫైన్ (ఫ్రండ్స్), సత్తెనపల్లి పి. ఎస్.శర్మా ఫైన్స్, సంతపూరాగులూరు 26—29, 24—11, 29—20.

రెండవ రవుండు:—

ధనంజయ ఫైన్స్, గుంటూరు—ఫైన్ (ఫ్రండ్స్), సత్తెనపల్లి 29—9, 29—12.

కె. సి. వర్క్స్‌స్పోర్ట్స్ క్లబ్ 'ఏ—పంచర్ల సమితి, మంగళగిరి 29—25,29.11.

కూడవ రవుండ్:—

సుబ్బనపలి ఎంప్లాయీస్ క్లబ్ "ఏ ఎనులు—కె.సి. వర్క్స్ స్పోర్ట్స్ క్లబ్ "ఏ 29—22, 29—12.

బాట్‌మింటన్ డబుల్స్:—

మొదటి రవుండ్:—

జి. రామారావు బి. కబార్డి, గుంటూరు—డి. సాంబశివరావు ఎమ్. శేఖర్ మంగళగిరి 29—5, 29—15. పి. వెంకటరావు బి. వి. కృష్ణమూర్తి, సత్తెనపల్లి—డి. వి. ఆర్ శాస్త్రి కె. హెచ్. బాబ, మంగళగిరి 29—27, 29—16.

రెండవరవుండ్:—

బి. దుర్గారావ్ వి. కె. ఆర్. రజత్వేశ్వర రావ్—జి. చంద్రం వి. కృష్ణమూర్తి, సత్తెనపల్లి 29—19, 29—11.

జి. రామారావ్ బి. కబార్డి, గుంటూరు జె. కృష్ణశర్మ ఎస్. శ్రీనివాసరావు, పిడుగురాళ్ళ 29—21, 29—4.

క్యారమ్స్—సింగిల్స్.

మొదటి రవు డు:—

జి. వెంకటేశ్వర్లు—వి. భాస్కరరెడ్డి 29—8, 29—0 వి. వి. సోమయాజులు సి.హెచ్. అప్పారావు 29—1, 29—17. రమణ, గుంటూరు—నర్సరావుపేట ఎమ్ 9—13, 29—22.

పి. అప్పారావు—ఈశ్వరరావు, 29—0, 29—17.

సి.హెచ్. వి. ఎల్. మూర్తి—జాగర్లమూడి "ఇ 29—28, 29—1.

ఎ. పురుషోత్తమరావు—చిన్నబ్బయ్య 29—7, 29—8.

రామారావు—భవాని 29—1, (అటనుండి పద్యలో నిష్క్రమించారు.)

ఎ. పురుషోత్తమరావు—జాగర్లమూడి "ఇ 29—3, 13—29, 29—0

రెండవ రవుండు:—

ఎల్. కాశయ్య—విజయశ్రీ సత్తెనపల్లి 29—25, 29—16

డబుల్స్:— మొదటి రవుండు.

ఎన్.జి.జి.రావ్ సత్తెనపల్లి—హైదరాబాద్ పార్టనర్ సత్తెనపల్లి 29—7, 29—16

రమణ అండ్ జి. వెంకటేశ్వర్లు—ఎల్. రాజయ్య అండ్ పార్టనర్ నర్సరావుపేట 29—[illegible]—6.

ఎడూ-బండి దొంగిలించి నందుకు 6 నెలల జైలు శిక్ష

రాజమండ్రి, డిశంబరు 19: పశ్చిమ గోదావరిజిల్లా "కామారు" గ్రామం నుంచి ఎడ్లూ, బండీ దొంగిలించి తెచ్చిన—రాజమండ్రి నివాసి గుండాలపు నారాయణకు, రాజమండ్రిలోని న్యాయ సేవాదళ శాఖ మొదటి తరగతి మేజిస్ట్రేటు శ్రీ కృష్ణదాసరావు ఆరు నెలల కారాగారశిక్ష విధించారు. ఆ ఎడ్లూబండీ రు. 3000—లు విలువగలవి. రాజమండ్రి టౌను పోలీసు యిన్స్పెక్టరు శ్రీ వాడ్రేవు రామచంద్రుడు 3 వ టౌను స్టేషను సబ్ యిన్స్పెక్టరు శ్రీ కె. వేణుగోపాలరావు సహాయంతో నాలుగు 10 వ తేదీ అరెస్టు—చేసి దాఖలు చేశారు.

గడియారాల దొంగకు శిక్ష

సువారు 1500—విలువ చేసే—6 చేతి గడియారాలు, 3 అలారం గడియారాలు దొంగిలించి దొంగ— పిల్లయిపాడ్ (నర్సాపురం)కు అలవే సంబంధ్రేటుగారు, బూ నెల 15వ తేదీని 6 నెలల కారాగారశిక్ష విధించారు. ఆ గడియారాలను ఆ దొంగ రాజమండ్రి పేటలో, నిడదవోలులో దొంగిలించాడు. టౌను పోలీసుఇన్స్పెక్టరు శ్రీ రామచంద్రుడు సబ్ యిన్స్పెక్టరు శ్రీ వేణుగోపాలరావులు అరెస్టు చేసి దాఖలు చేశారు.

రాష్ట్ర వార్తలు

ప్రతి 15 రోజులకు ధాన్యం విల్వల ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ వివరణ

కాకినాడ, డిసెంబరు 21: ధాన్యం,బియ్యం విల్వదారులందరూ తమవద్ద విల్వలను గురించి తమ తమ ప్రాంతాలలోని అసిస్టెంట్ గ్రేయిన్ పర్చేజ్ ఆఫీసర్‌వద్ద 15 రోజులకు ఒకమారు ప్రకటన చెయాలి. ఈవిధంగా ప్రకటించక పోతే, వారి విల్వలను స్వాధీనం చేసికొనడం, ప్రాసిక్యూట్ చేయడంవంటి చర్యలకు గురి అవుతారని తూర్పుగోదావరి జిల్లాకలెక్టర్ ప్రకటించారు. ఎక్కడయినా ప్రకటించబడని విల్వలను కనుగొనే పక్షంలో,వాటిని స్వాధీనంచేసికొంటారు. ఇంకా మిగిలిన వాటినుంచి ధాన్యం శెపీసేకరణ ఉత్తర్వు ప్రకారం యివ్వవలసిన ధాన్యాన్ని తీసుకుంటారు. (స్వ. వి.)

హిందీ గ్రంథాలు ఆంధ్రలో అమ్మవారం

దినపహి సత్యనారాయణకు 'విద్యాభాస్కర్' బిరుదు

రాజమండ్రి, డిసెంబరు 21: ఈ పట్టణానికి చెందిన శ్రీ దినపహి సత్యనారాయణకు ఆయన హిందీ భాషకు చేసిన సేవకు గుర్తింపుగా, ఉన్నతవిద్యా కేంద్రసంఘంవారు ఆయనకు "విద్యాభాస్కర్" బిరుదును ఇచ్చారు.

పలువురు ప్రముఖ హిందీ రచయితల గ్రంథాలను శ్రీ సత్యనారాయణ తెలుగులోనికి అనువదించారు.

తాడేపల్లిగూడెంలో త్యాగరాజ ద్విశత జయంతి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 22: సంగీత సారస్వతానికి తెలుగుభాష అన్నిటికంటే ఎక్కువగా తగినటువంటిదనీ, శ్రీ త్యాగరాజ, క్షేత్రయ్య అన్నమాచార్యులవంటివారేకాక, మైసూరుకు చెందిన శ్రీ వాసుదేవాచార్యులవంటి వారు కూడా సంగీతానికి మిగతా భాషలను వదలి తెలుగునే వాడటంబట్టి యిది సుస్పష్టంగా తెలుస్తోందనీ యిది తెల్గవారు గర్వపడదగిన విషయం అనీ, స్థానిక మువ్వీప్ మేజిస్ట్రేటు శ్రీ ఇ. వరదారెడ్డి, డిసెంబరు 9వ తేదీన త్యాగరాజ ద్విశతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ప్రసంగించిన సందర్భంగా పేర్కొన్నారు.

సంగీతం ప్రాముఖ్యమును వివరించి విద్యా సంస్థలలోసంగీతానికి ప్రాధాన్యం తీసుకురావాలనీ, ప్రతితాలూకా కేంద్రంలోను సంగీత కచ్చేరీలకు ఆడిటోరియములు నిర్మించాలనీ ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు సంగీతానికి, ఆధ్యాత్మికత ప్రాతిపదిక అని పేర్కొన్నారు.

శ్రీ వై. తాతారావు, శ్రీ యర్ధనపూడి సూర్యనారాయణమూర్తి,డాక్టర్ కొడే వెంకటరావు కూడా ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ త్యాగరాజ ఆరాధన జరిగింది.

నరసాపురంకు చెందిన వెంపటి సోదరీమణుల సంగీతకచేరీతో కార్యక్రమం సమాప్తం అయింది. శ్రీ ఆర్. సాంబమూర్తి, శ్రీ సి. కృష్ణమూర్తి వక్కవాద్యాలు వాయించారు.

సమితి తరపున శ్రీ వరదారెడ్డి, ఇరువురు బాలికలకు, సరస్వతి, రాధాకృష్ణుల రజతవిగ్రహాలను బహూకరించారు.

—:o:—

వివాహం

చెన్నపురి, డిసెంబర్ 21—డాక్టర్ ఎస్. ప్రకాశరావు తమ జ్యేష్ఠ పుత్రిక చి. సౌ. శాంతి,చి. ధర్మారావు(ఎం. టెక్.)(కె. శాంతారావుగారకుమారుడు) కు డిసెంబర్ 17 వ తేదీ చెన్నపురి రేస్ క్లబ్‌లో వైభవంగా వివాహం జరిపారు.

రాష్ట్రమునలుమూలల అనేక ప్రాంతాలనుంచి రాజకీయ నేతలు ప్రముఖులు, అనేక మంది అధికారులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

బొబ్బిలి తాలూకా ఉద్యోగుల ధారణ

బొబ్బిలి,డిసెంబర్ 21—బొబ్బిలి తాలూకా వివిధ ఉద్యోగుల యూనియన్‌లు, అసోసియేషన్ సంయుక్త కార్యాచరణ సంఘం రాజమహేంద్రవరం, 19వ తేదీన ఉద్యోగుల ధారణ ప్రదర్శన రోజుగా జరుపబడింది.

400 మందికి పైగా ఉద్యోగులు ప్రధాన వీధుల్లో పెద్దగావురేగింపు జరిపారు. శ్రీ ఎ. రామలింగస్వామి అధ్యక్షతను ఒక బహిరంగ సభజరిగింది.

శ్రీ ఎ. బి. ఎస్. శర్మ ఉద్యోగుల కనీస కోర్కెలను వివరిస్తూ వుపన్యసించారు. శ్రీ ఎ. చంద్రమౌళి, శ్రీ వి. ప్రసాదరావు కూడా ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు.

పే కమీషన్ నివేదిక రద్దు చేయాలనీ పే కమీషన్‌ను తొలగించాలనీ, కేంద్రంతో సమానంగా కరువు భత్యం ఇవ్వాలనీ, నిర్వ. సాంఘిక సంక్షేమ శాఖల గ్రాంట్లలో 10 శాతం కోతలేకుండా చేయాలనీ, రిట్రెంచిచేసిన ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలనీ 5 తీర్మానాలు ఆమోదించారు.

తీర్మానాలను తాలూకా ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షుడు శ్రీ టి. రామలింగం ప్రతిపాదించగా. ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

విద్యుచ్ఛక్తి పనివారుగా నటిస్తూ మీటర్లు పాడుచేసే వ్యక్తులు

కాకినాడలో నిర్యాదులు

కాకినాడ, డిశంబరు 21—కాకినాడ పట్టణంలో విద్యుచ్ఛక్తి పనుల మరమ్మతులకు, విద్యుచ్ఛక్తి ఉద్యోగులవలె నటిస్తూ కొందరు వ్యక్తులు ఇండ్లలోను, పొలాలలోను బగిసి చెప్తున్నట్టు నటిస్తూ వారికి పైకము ఇవ్వనియెడల, మీటరు, తదితర వస్తువులను పాడు చేస్తూన్నట్టు తెలియవచ్చినది. ఈ సందర్భముగా కాకినాడ పట్టణ అసిస్టెంటు ఇంజినీరు శ్రీ వరదరావును కలుసుకొగా, విద్యుచ్ఛక్తి శాఖ అప్పుటుడోర్ సిబ్బందికి కోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య గుర్తింపు కార్డులు ఇవ్వటం జరిగిందనీ, వాడకందార్లకు అనుమానం కలిగిన యెడల విద్యుచ్ఛక్తి ఆఫీసుకు తెలియచేసి, వెంటనే చర్య తీసుకోబడుతుందనితెలియ చేశారు.

ఒక్క సంవత్సరములో సుమారు 300 వరకు ఫిర్యాదులు అసిస్టెంటు ఇంజినీరు ఆఫీసుకు చేరినట్టుగాను కొన్ని సందర్భాల్లో పోలీసులకు రిపోర్టు చేసినట్టుగాను తెలియ వచ్చింది.

డై అమోనియా సల్ఫేట్ పంపిణీ

గుంటూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధికారి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 23: గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీవారు ఈ ఏడాది జూన్ 1వ తేదీనుంచి నవంబర్ 31వ తేదీనాటికి రైతులకు రు. 2.86కోట్ల విలువగల 50,980 మెట్రికు టన్నుల రసాయనిక ఎరువులు విక్రయించారు. సొసైటి ప్రత్యేకాధికారి, సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ అయిన శ్రీ పి. వి. కృష్ణారెడ్డి ఈ విషయం నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

రు. 1.65 కోట్ల విలువగల 20,906 మెట్రికు టన్నుల బియ్యాన్ని సొసైటీవారు వినియోగదారులకు సరఫరా చేశారని శ్రీ కృష్ణారెడ్డి చెప్పారు. వ్యవసాయదారులకు రు. 2,76,109లు విలువగల క్రిమిసంహారక మందులు పంపిణీ చేశారు. రైతులకు పంపిణీ చేయడానికై 7031 మెట్రికు టన్నుల డై అమ్మోనియం సల్ఫేట్ అందినట్లు ఆయన పేర్కొన్నారు. అవరాలు, వేరుశనగ, పత్తి గ్రామంపైర్లకు ఈ మందు బాగా పనిచేస్తుందనిఆయన చెప్పారు. మంచి రాబడికోసం డైఅమోనియం సల్ఫేట్ వినియోగించవలసిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేదనీ, తమవద్ద ఎరువులు పుష్కలంగా వున్నాయని చెప్పారు.

శ్రీ వై. తిరుపతయ్య మృతి

గుంటూరు, డిసెంబర్ 19: స్థానిక పురపాలక సంఘం సభ్యుడు శ్రీ యంగలపెట్టి తిరుపతయ్య నేటి ఉదయం ఇక్కడ తమ స్వగృహంలో మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు. శ్రీ తిరుపతయ్య శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యులుగా వున్నారు. జిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షులు. ఆయనకు ఒక కుమారుడు, కుమార్తె కలరు.

శ్రీ కంచి శంకరులకు రేపల్లెలో ఘన స్వాగతం

రేపల్లె, డిసెంబరు 19: శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామి, శ్రీ జయేంద్రస్వామిలను, పరివార సమేతంగా, రేపల్లెకు విచ్చేశారు. శ్రీస్వామివారికి పూర్ణకుంభ, కుంభహారతులతో, రేపల్లె పుర పాలకసంఘ అధ్యక్షులు తదితర ప్రముఖులు ఘనంగా స్వాగతమిచ్చారు.

శ్రీ స్వామివారు ఉదయమునకుపూర్వమే ధనుర్మాసపూజలు కావించారు. భక్తులకు ఆశీర్వాదతీర్థ ప్రసాదాలిచ్చిఆధ్యాత్మికతత్వమును గూర్చి బోధిస్తున్నారు. (స్వ. వి)

* * ఆకాశవాణి * *

రేడియోలో వార్తలు
ఉ॥7: మ॥ 1 50: సా॥ 7 రంగంలో వార్తలు. ఉ॥ 8. మ॥ 1-30: సా॥ 6: రా॥9

మంగళవారం, డిసెంబర్ 26

హైదరాబాద్ —ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 విజయవాడనుండి 7.45 సూక్తి సుధాలహరి

మ.12.30 కార్మికుల కార్యక్రమం 1.00 మనదేశం 1.40 చిత్రగీతం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 సాయంత్ర ప్రకటనలు 6.30 గ్రామజ్యోతి రేడియో గాథ 7.15 వెలుగుబాట 7.30 శాంతి సుధ 8.00 సంగీతోత్సవము 9.15 థిల్లీనుండి లలిత 9.30 సంగీతోత్సవము 10.10 జనగణమన

హైదరాబాద్ -బి

కడప 1[illegible].[illegible] మీ
విశాఖపట్నం 322.4 మీ
సా. 5.55 నుండి రా. 10.40 వరకు

[illegible] మీ
మ. 2.00 జ్యోత్స్న ఫలితాలు 2.20 వాణి [illegible] 2.40 స్త్రీల కార్యక్రమం

రా. 8.00 మరాఠీ శ్రోతలకు 8.40 గాత్రం 9.00 చిత్ర పదేసే 10.00 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధాలహరి 7.15 వెణువు 7.45 సంగీత శిక్షణ

మ. 1.30 కార్మికుల కార్యక్రమం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రజా సేవా నిరతి 6.30 సంగీతం 7.15 పంటసీమలు 7.45 రేడియో వార్తావాహిని 8.00 లలిత సంగీతం 8.15 రాజకీయ స్వాతంత్ర్యం 8.30 థిల్లీనుండి లలిత 8.40 ప్రత్యేక సంగీత సంగీత 9.30 సంగీతోత్సవము 10.35 జనగణమన.

మద్రాసు —ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత స్వరం 7.30 గాత్రం 8.45 గీత మంజరి 9.15 వీణ 9.45 గాత్రం 10.30 సుప్రభాతం

మ. 12.30 గాత్రం 1.00 స్త్రీల కార్యక్రమం 1.30 వాద్యగోష్ఠి 1.40 గాత్రం

సా. 5.30 వీణ 6.15 సంగీతోత్సవము 6.00 సంగీతోత్సవము 9.15 వాద్య సంగీతం 9.30 సంగీతోత్సవం 1.00 జనగణమన.

టిబెట్ పై ఒప్పందాన్ని భారత్ గౌరవిస్తుంది

స్వరణ్ సింగ్ ప్రకటన: భారత ప్రభుత్వ అంతర్జాతీయ విధానం: లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 23:

అంతర్జాతీయ జలాలలో సైకాయానం హక్కు పరిరక్షణ పట్ల, మన ఆర్థిక వ్యవస్థకు అతి ముఖ్యమైన సూయజ్ కాలువను సైకాయానానికి తెరిచి వుండటంపట్ల భారతీకు ఆసక్తి వున్నదని రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. టిబెట్ పై ఒప్పందాన్ని మనం గౌరవించగిలమని ఆయన స్పష్టం చేశారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై అయిదు గంటలసేపు జరిగిన చర్చకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, భద్రతా మండలిలో పై విషయంపై చర్చ జరిగినప్పుడు అంతర్జాతీయ జల మార్గాలను అన్ని దేశాల నౌకా యానానికి తెరిచివుండాల్సి వాదానికి ఆసియా పైఖరి వ్యక్తమయినట్టు చెప్పారు.

మండలి చేసిన తీర్మానం స్పష్టంగా వున్నందువల్ల, సమితి ప్రతినిధి చేపట్టే చర్యలకు పాలి కల్గించే విధంగా తాను వ్యవహరించదలచుకోలేదన్నారు.

ఇజ్రేలీ పట్ల భారత్ తన పైఖరి అవలంబించినట్లన్న వాదాన్ని ఆయన తిరస్కరిస్తూ, ఇజ్రేలీతో సహా అన్ని దేశాల స్వతంత్ర ప్రభుత్వాన్ని, సమగ్రతను పరిరక్షించడంలో భారత్ ఆసక్తిని కలిగివున్నదని ఆయన చెప్పారు. భారత్ ఇజ్రేలీ వ్యతిరేక విధానాలను అవలంబించినదనడం సరికాదన్నారు.

పశ్చిమాసియాను గురించి ఆయన ప్రస్తావిస్తూ దురాక్రమణకు వ్యతిరేకంగా భారత్ వ్యాఖ్యానాన్ని వినిపించినప్పుడు భారతి పత్రికను అరబ్బులు ప్రశంసించారని ఆయన అన్నారు.

శ్రీ సోంధి: అది జాతికి తలవంపులుతెచ్చే పాటి.

శ్రీ స్వరణ్‌సింగ్: ఒక దేశం భూభాగాన్ని మరొక దేశం కబళించడం గౌరవప్రదమైన విషయంగా భావించే సభ్యులు వున్నారు. ఇది ఆశ్చర్యపడదగిన విషయం.

తాను అరబ్ భూభాగాలను ఆక్రమించుకొన్నటు ఇజ్రేలీ ఒప్పుకొన్నదని వీటిని భారీ చేయబోమని కూడా ప్రకటించిందని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు. "దీనికంటే పట్టి దురాక్రమణ ఇంకోటి వుంటుందా?" శ్రీ సోంధివంటి విమర్శకులేమో ఇజ్రేలీ దురాక్రమణ ద్వారా సాధించుకొన్న ప్రయోజనాలను అనుభవించాలని కోరుతున్నారు.

[illegible] ఇజ్రేలీ సమస్యపై జలంధర్‌నుంచి [illegible] పోటీ చేయండి!

శ్రీ స్వరణ్‌సింగ్—జలంధర్‌నుంచి వాళ్ళ కుటుంబ ఎన్నికల్లో నేను పోటీ చేశాను. కాగా జలంధర్‌కు చెందిన పై సభ్యులు ఢిల్లీనుంచి ఎన్నికల్లో నిలబడవలసివచ్చింది!

ఇజ్రేలీ సమస్యపై ప్రజాభిప్రాయం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నదని శ్రీ వసానీ చెప్పగా, దురాక్రమణ ద్వారా పొందిన అన్ని భూభాగాలను ఆయా దేశాలవారికి ఇప్పించాలన్న విషయానికి ప్రజాభిప్రాయం అనుకూలంగా వున్నదని తమకు తెలుసునని శ్రీ స్వరణ్‌సింగ్ జవాబిచ్చారు.

అంతర్జాతీయ జలమార్గాలు, పశ్చిమాసియా దేశాల సర్వసత్తాక ప్రతిపత్తి, సమగ్ర దురాక్రమణ ఉపసంహరణ మొదలైన అంశాలన్నీ కూడా శ్రీ వసానికి సంబంధించిన పున్న దేశాలు ఆమోదించిన తీర్మానంలో భాగాలేనని ఆయన చెప్పారు. తాను ఇప్పుడు చెబుతున్న దానిలో కొత్త విషయమేమీ లేదన్నారు.

సంధులు, ఒప్పందాలు గురించి ప్రస్తావిస్తూ వీటిని రద్దుచేసుకోవడం ద్వారా ఏ ప్రభుత్వమూ ఏమీ సాధించలేదు. ఇజ్రేలీ—లీగ్ ఒప్పందం తాత్కాలికమైన ఒప్పందమంటే వాటిని....అని శ్రీ స్వరణ్‌సింగ్ చెబుతుండగా, "శేదా రాజ భరణాలవంటి" అని శ్రీ వసాని మధ్యలో అడ్డు పడ్డారు.

శ్రీ స్వరణ్‌సింగ్: అంతర్గతంగా ఒప్పందాలను గౌరవించి, అంతర్జాతీయ ఒప్పందాలను త్యజించాలని సభ్యులు కోరుతున్నారా? ఈ ప్రశ్న వెంటు ఈ ఒప్పందాలన్నిటిని గౌరవించవలసి వున్నది.

శ్రీ సోంధి:—అదిజాతీయ ప్రజాజీవనాల దృష్టిలో కాదు.

శ్రీ వాజపేయి:—1954 ఒప్పందం గురించిన టిబెట్ వ్యక్తిత్వాన్ని చైనా ధ్వంసం చేయలేదా? శ్రీ స్వరణ్‌సింగ్:మనకూ పాకిస్థాన్‌కు జరిగిన చర్చలలో చైనీయులు పాల్గొనడంవంటి చారిత్రక సంకేతాలను పత్రాలను పరిశీలించనివీటట టిబెట్‌లో చైనా స్థానాన్ని గురించడం జరిగింది. చైనాతో పోరాటం వచ్చినందువల్ల, శేదా ఒప్పందంలోని ఒకటి, రెండు క్లాజులను చైనా గౌరవించనందువల్ల ఆ ఒప్పందాన్ని భారతి ఇప్పుడు కాలదన్న గలదా? ఇప్పటి ఏ ఇన్నా టిబెట్ విషయంలో భారత్ విధానంలో ఏమాంటి మార్పులేదు. దలైలామాను నవన ప్రభుత్వానికేతగా మనం గుర్తించ [illegible]లం.

దానిపై జనసంఘ సభ్యులు పెద్ద ఎత్తున [illegible]న తెలిపారు. శ్రీ స్వరణ్‌సింగ్ టిబెట్ [illegible]తికేతి అని శ్రీ సోంధి అరిచారు. దలైలామాను ఆయన హింసిస్తున్నారన్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిచ్చిన తర్వాత అంతర్జాతీయ విధానాన్ని లోకసభ 156—69 వోట్లలో ఆమోదించింది.

ఇటీవల మాసిలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ వసాని ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ తీర్మానాన్ని సభ్యులు 149—51 వోట్లలో త్రోసివుచ్చారు.

[illegible]

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మారిషస్ ప్రధాని శ్రీ ఎస్. రామ్‌గులాంకు శనివారం 13వ తేదీన విందు చేసినప్పటి ఫోటో ఉపప్రధాని శ్రీ దేశాయి, లోకసభాపతి శ్రీ సంజీవరెడ్డి మొదలయిన వారు ఈ సందర్భంలో పాల్గొన్నారు.

లారీతో కారు ఢీ ఇద్దరి మృతి

హైదరాబాద్-విజయవాడ రోడ్డులో సంఘటన

హైదరాబాద్, డిసెంబర్ 23—హైదరాబాద్—విజయవాడ రోడ్డులో నూతన పెరిమెర్లలో వున్న చెక్‌పోస్టువద్ద నేడు అంబాసిడర్ కారు లారీతో ఢీ కొనడంతో కారులోని వారిలో ఇద్దరు మరణించారు. నల్గురు గాయపడ్డారు.

మరణించిన వారిలో కారు డ్రైవరూ వున్నారు. గాయపడిన వారిని అనంతపురిలో చేర్చారు. (యు. ఎన్. ఐ.)

శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20: రాష్ట్ర ప్రభుత్వ పబ్లిసిటీ శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు 24 సంవత్సరాల క్రితం నేడు బయలుదేరి, వేలంగాలో వెళ్ళి రాత్రి తిరిగి వస్తారు.

డిసెంబరు 26వ శుక్రవారి నుంచి బయలు దేరి టాన్సులవూడి, బాపట్ల, చీరాల వెడతారు. 26వ సాయంత్రం, కనిగిరి, కావలిలో, చేజర్ల మీద ఆ రాత్రికి విజయవాడ చేరుతారు.

బెంగాల్ ప్రదర్శకులపై పోలీసు కాల్పులు

ముగ్గురికి గాయాలు: ముగ్గురు ఎం.ఎల్.ఎ లతో సహా పలువురి అరెస్టు

కలకత్తా, డిసెంబరు 23:

ఘెరావ్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఎన్నికైన బెంగాల్‌లో రాష్ట్రవ్యాప్తంగా యిస్తైక్ (పనిలో నిర్వహించుట) జరుగుతోంది. నిన్న మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రదర్శకులు దౌర్జన్యదర్శనలకు దిగినప్పుడు పోలీసులు 10 రౌండ్లు కాల్చారు.

హావుడాలో పోలీసులు 8 రౌండ్లు కాల్చారు. ముగ్గురికి గాయాలు తగిలాయి. కంకర్తలో పోలీసులు గాలిలోకి 2 రౌండ్లు కాల్చారు. కలకత్తాలో గాయపడిన వారివివరాలు యింకా తెలియలేదు.

హావుడాలో ఒక సింగిల్ డెక్కు బస్సుకు, ఒక కర్రతో ఒక డబుల్ డెక్కు బస్సుకు దుండగులు నిప్పుపెట్టారు. హావుడాలో బస్సులు నడ్పుతూ ఉన్నంత సమయం పరిగెడుతూ, కలకత్తాలో బస్సులు ఆట్టే సమయం కలుగలేదు. పై సంఘటనలలో హావుడాలో ముగ్గురు 100 మందిని కలకత్తాలో 22 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

దుర్భర్యవ్య మూకలను చెదర గొట్టడానికి పోలీసులు పలుసార్లు బెల్లాలు ఝుళిపించారు. లాఠీ సాళ్ళు భాష్పవాయువు ప్రయోగం అవసరమైంది. పోలీసులపై దుండగులు రాళ్ళు, మండు గుండుసామగ్రి, బాంబులు సరిగిన్నుల్లు పోలీసు వర్గాలవారు పేర్కొంటున్నారు.

నేటి అల్లర్లలో 10 మంది పోలీసులు ముగ్గురు జాతీయ స్వచ్ఛంద సేవాదళ సభ్యులు గాయపడ్డారు.

ముగురు ఎం. ఎల్. ఎ. ల అరెసు

బస్సు-జట్కాలను ఉల్లంఘించి కలకత్తాలో ముగ్గురు శాసన సభ్యులతో సహా 285 మంది స్వచ్ఛంద సేవకులు నేడు అరెస్టు అయ్యారు. అరెస్టయిన వారిలో శ్రీ దిలీప్ మజుందార్ (ఎం. ఎల్. ఎ.—మాజీ మంత్రి) డాక్టర్ ఘోసీ (ఎం. ఎల్.ఎ.) శ్రీ అజుకోష్ మజుందార్ (ఎం. ఎల్. ఎ.), శ్రీ సుధీర్‌బందారి (ఎం. ఎల్. ఎ.) వున్నారు.

నేడు జరిగిన సంఘటనలలో దాదాపు వారులో జరగనిదే అత్యంత తీవ్రమైనదని శ్రీ గోష్ చెప్పారు. ఇళ్ళల్లో ప్రాంతాలలో ఒక పెద్దగుంపు కర్రలతో బాంబులతో పోలీసు బృందంపై దాడి జరిపింది. గుంపును చెదర గొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినా ఫలితం లేకపోయింది. పోలీసు అధికారికి తీవ్రంగా గాయాలు తగులగానే పోలీసులు రెండు రౌండ్లను పేల్చారు. కాల్పులలో ఎవరైనా సంభవించారో లేదో యింకా తెలియదు అని శ్రీ గోష్ పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతరపు ఎన్నిక

ఘెరావ్ నిషేధ ప్రతిపాదనకు రాజ్యసభ తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—పశ్చిమ బంగాలలో ఘెరావ్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి మధ్యంతరపు ఎన్నికలను జరపాలంటూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా చేసిన నిన్నటి తీర్మానాన్ని రాజ్యసభ నేడు త్రోసివుచ్చింది.

శ్రీ గుప్తా ప్రతిపాదించిన తీర్మానంపై సభలో మూడు గంటల పాటు చర్చ జరిగింది. హోమ్ శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ జవాబిస్తూ ఘెరావ్ మంత్రివర్గం వ్యతిరిక్తంగా నిర్వాటంలో ప్రభుత్వమని ఈ విషయాన్ని కూడా ప్రభుత్వమూ, తమ పార్టీ కూడా గుర్తించినట్లు అన్నారు.

పశ్చిమ బెంగాల్ శాసన సభానాథ ఎన్నికల ద్వారా, ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను ప్రకటించుకుంటే చేశారని ఆయన అన్నారు.

వాణిజ్యంలో 50% టారిఫ్‌రేటు తగింపు

భారత్, యుగోస్లావియా యు ఎ. ఆర్ ల ఒప్పందం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 23—తమ తమ దేశాల మధ్య వాణిజ్యం, ఎగుమతి రంగంలో 500 రకాలకు పైగా సరకులపై 50 శాతం టారిఫ్ సుంకాన్ని తగ్గించుకొనాలని భారత్, యుగోస్లావియా, యు ఎ ఆర్ రిపబ్లిక్‌లు దేశాలు నిశ్చయించాయి.

అయితే పరస్పరలాభాలు అమలులో వుండగల ఈ ఒప్పందంపై నేడు మూడు దేశాల ప్రతినిధులు సంతకం చేశారు. ఈ ఒప్పందం 1968 ఏప్రిల్ ఒకటినుండి అమలులోకి వస్తుంది.

కాశ్మీర్, వియత్నాం సమస్యలపై జాన్సన్, అయూబ్ చర్చలు

వాషింగ్టన్, డిసెంబర్ 23— అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు కరాచీలో అగి, పశ్చిమ నాగరికులో పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో చర్చలు జరిపారని గోవియెట్ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

అధ్యక్షుడు జాన్సన్ కరాచీలో కొంతసేపు ఆగిన పిమ్మట అక్కడనుంచి బయల్దేరి వెళారు. అయూబ్ ఖాన్ పీకింగ్‌లో హనాట్టాడడానికి రోమ్ ఐయుపై పుండ వచ్చుని రాయిటర్ వార్తా సంస్థ తెలుపు జేసింది.

అమెరికా, పాకిస్థాన్ అధ్యక్షులు కాశ్మీర్ సమస్యను ప్రత్యేక ప్రాధాన్యాన్ని యిస్తూ భారత్—పాకిస్థాన్ సంబంధాలను గురించి, అమెరికా—పాకిస్థాన్ సంబంధాలను గురించి, వియత్నాం సమస్య గురించి చర్చలు జరిపారని భావిస్తున్నారు.

ఆ తర్వాత పాకిస్థాన్ విదేశాంగ మంత్రి పీర్జాదా, జాన్సన్ ప్రత్యేక సంప్రదాయాలు [illegible] రోజ్‌టోలు [illegible] జరిపారు.

పోప్‌పాల్‌తో చర్చలకు జాన్సన్ రెడీ

రోమ్, డిసెంబర్ 23— అధ్యక్షుడు జాన్సన్ నేడు రాత్రి ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో దిగగానే శ్రీ జాన్సన్ విలేకరులతో మాట్లాడుతూ, వియత్నాంలో శాంతి సాధనపై తాను పోప్‌పాల్‌తో చర్చలు జరుపుతానని పేర్కొన్నారు.

సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్

వేదాంతం సత్యనారాయణ శర్మకు లభ్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 23: 1967 సంవత్సరానికి సంగీతం, నృత్యం, నాటకరంగాలలో 8 మంది విద్వాంసులు ఫెలోషిప్‌లను 10 మందికి అకాడమీ గౌరవపురస్కారాలను సంగీత నాటక అకాడమీ నేడు ప్రకటించింది.

ఫెలోషిప్‌లు లభించిన వారిలో శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ ఒకరు. అకాడమీ బహుమతి గ్రహీతలలో శ్రీ చింతలపల్లి వెంకటరామప్రసన్నాచార్య సంగీతం వున్నారు.

సంగీత నాటక అకాడమీవారు ఆయా ప్రముఖ విద్వాంసులకు ఫెలోషిప్‌లను ప్రకటించారు.. శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ, శ్రీమతి రుక్మిణీదేవి అరుండేల్, శ్రీశంభు మహారాజ్, గురుకుంజుకురూప్, శ్రీ జయలక్ష్మి, శ్రీ మంగళ సుబ్రహ్మణ్య అయ్యర్ (వాద్యసంగీతం) శ్రీ ఎం. ఎ. [illegible]

పంచదార విడుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ [illegible] ప్రభుత్వాలకు లక్ష టన్నుల [illegible] పంచదారను, [illegible] ప్రకటనకి 66 వేల టన్నుల పంచదారను ఫ్యాక్టరీలనుంచి విడుదల చేస్తూ కేంద్రం ఉత్తర్వు జారీ చేసింది.

పై 1967 డిసెంబర్ 23 వ తేదీనుండి నెల రోజులపాటు [illegible] పంచదార పంపిణీ అవుతుందని కేంద్రం ఆహార వ్యవహారాల శాఖ జారీ చేసిన ఒక ప్రకటనలో నేడు పేర్కొన్నారు.

జేడ్ వ్యవహారంపై భారతప్రభుత్వం వైఖరి

న్యూఢిల్లీ, డిసెంబరు 23— [illegible] జేడ్ వ్యవహారంలో [illegible] ఆరోపణలకు సంబంధించి [illegible] తమ వైఖరిని [illegible] ప్రభుత్వం పునరుద్ఘాటించినట్లు తెలియవస్తుంది.

విదేశాంగ శాఖ అధికారులకు అమెరికా రాయబార కార్యాలయాధికారులకు మధ్య నేడు జరిగిన చర్చలలో భారత ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయడం జరిగింది.

లోక్‌సభ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, డిశంబరు 23: సార్వజనీన లోక సభ తృతీయ సమావేశం ఇవాళ తేదీ నిర్ణయం లేకుండా వాయిదా పడింది.

బిర్లా సంస్థలపై విచారణకు యంత్రాంగం: కేంద్రం యోచన

రాజ్యసభలో ఫకరుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 23: బిర్లాసంస్థలపై వచ్చిన ఆరోపణలలో కొన్నింటిపై విచారణ జరుపటానికి ఒకయంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని దీనిపై ఇప్పటి పరిశీలన జరుగుతున్నదని పౌరశాసనాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు రాజ్య సభలో ప్రకటించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ బిర్లా సంస్థల అక్రమాలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి సమర్పించిన రెండు పత్రాలపై ఒక ప్రకటన చేస్తూ శ్రీ అహ్మద్ పై అంశాన్ని పేర్కొన్నారు.

బిర్లా సంస్థలపై విచారణకు పూర్తి వివరణ సంపాన్ని విడుదలచేస్తే ఆ సంస్థల కోర్కెలను శ్రీ అహ్మద్ తిరస్కరించారు.

బిర్లా సంస్థలపై వచ్చిన ఆరోపణలలో ఆధారం వున్నదని బుజువులుంగా అంశాల విషయంపై ఆయా అధికారులు తగు చర్యలు పైకొనగలరని శ్రీ అహ్మద్ పేర్కొన్నారు.

బిర్లా సంస్థలపై దర్యాప్తు జరిపితే కొంత మంది కేంద్ర కాబినెట్ మంత్రులు రాజీనామా చేయగలమని బెదిరించినందువలనే పూర్తి వివరణకు ప్రభుత్వం సిద్ధంగా లేదనికాంగ్రెస్ సభ్యుడు శ్రీ మోహన్‌ధారియా చేసిన ఆరోపణను శ్రీ అహ్మద్ తిరస్కరించారు.

బిర్లాలపై తీసుకోవడగు చర్య గురించి తాము ఒక ప్రకటన చేయగలమని యిచ్చిన [illegible] పై ప్రకటన చేశారు.

బిర్లాలపై నేరం బుజువు అయితే వారిని అరెస్టు చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. ఎం. తాలెకు, జనసంఘ్ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా కోరారు. చట్టంద్వారా సమర్థ ప్రభుత్వం ఏమని అరెస్టు చేయజాలదని శ్రీ అహ్మద్ పేర్కొన్నారు.

గ్వాలియర్ రాజమాతతో 80 లక్షల రూపాయల మొత్తం ఒక వ్యాపార ఒప్పందాన్ని శ్రీ చవాన్ బాజపాయి ఒకరు కుదుర్చుకున్నారని స్వతంత్ర సభ్యుడు శ్రీ లోకనాథ్ విశ్వాస్ ఆరోపించగా శ్రీ అహ్మద్ వాటిని తీవ్రంగా ఖండిస్తూ కుంటంగా సోటిలు యిస్తుందా మంత్రులపై ఎట్టి ఆరోపణలు చేయరాదు అని అన్నారు.

అన్నాదురై ఢిల్లీ పర్యటన వాయిదా

మద్రాసు, డిసెంబరు 23 — రాష్ట్ర వార్షిక ప్రణాళికపై చర్చలు జరుపడానికి రేపు సోమవారంనాడు ఢిల్లీ వెళ్ళవలసి వున్న ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా తమ పర్యటనను డిసెంబర్ 27కు వాయిదాపరుచుకున్నారు.

ఇప్పుడు! పాచ్చు ట్రెడ్ మోతేజ్

డన్‌లప్ హైవే టైరు

డన్‌లప్ హైవే టైరుకో డబుల్-డెక్ ట్రెడ్‌వుంది— అంచ సులభంగా అరగని ప్రత్యేక పైభాగంవల్ల హెచ్చు మైలేజీ ఇస్తుంది. లోపలి ట్రెడ్ ప్రత్యేక వేడి నిరోధక శక్తివల్ల శేసింగు వేడెక్కకుండా కాపాడును. ఈ ట్రెడ్ మీకు హెచ్చు మైలేజీ ఇచ్చి శేసింగ్ బాలాకాలం మన్నేలా చేస్తుంది, రాలాపాట్లు రీట్రెడ్లు చేయించుకోవక్కరలేదు. డన్‌లప్ హైవేను నేడే వాడండి!

డన్‌లప్ మీకు మార్గదర్శి!

1. ఇలా చూడండి: ప్రత్యేక వేడి నిరోధక శక్తిగల లోపలి ట్రెడ్‌వల్ల దూర ప్రయాణానికైతే వేడెక్కకుండా.
2. ఇలా చూడండి: అంచ సులభంగా అరగని ప్రత్యేకమైన ట్రెడ్ పై భాగం. మామూలు కంటే హెచ్చు మైలేజీ ఇస్తుంది.

ఓ ప్రత్యేకతవున్న క్రొత్తరకం డబుల్-డెక్ ట్రెడ్

DGC-39 TS

జమ్మివారి లివరక్యూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

లేహాలు యిచ్చుటకు నెలవారి మహాయోగాలు

స్థలము	తేదీ & వేళలు	అడ్రసు
పుదుచ్చేరి	26 ఉ. 9 నుండి 12	బృందావన్ లాడ్జ్, బోర్డింగ్ & లాడ్జింగ్
కరీం	29 —మీద—	మెయిన్ గాంధీజీ రోడ్డు, కెవిన్ & దుర్గా, టిప్పుసుల్తాన్ రోడ్.
చిత్తూరు	5 ఉ. 9 నుండి 11	బిరియాని లాడ్జ్, హైరోడ్.
తిరుపతి	5 సా. 3 నుండి 5	హోటల్ శ్రీనివాసలాడ్జ్, బోర్డింగ్ & లాడ్జింగ్, మేరు పేట, తిరుపతి.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

ప్రధాన కార్యాలయం: మద్రాసు—4 బ్రాంచి: హైదరాబాద్—20

శాశ్వత దంత సుభ్రతకు

ఎపిక్ టూత్ పేస్టు టూత్ బ్రష్ హెక్సాక్లోరోఫెన్‌తో

Epic TOOTH PASTE

ఎపిక్ టూత్ పేస్టు, పళ్ళ పొడితో మంచి హెక్సాక్లోరోఫెన్ సమ్మేళనతో నోటిలోని క్రిములను నాశనం చేస్తుంది. ఎపిక్‌లోని అద్భుతమైన మరుగు నొక్క శక్తివల్ల నిండు లవ్వుండటానికి నోట్ దంతాలకు విగవగలడాలు. నోటికి సుఖం కలిగిస్తుంది.

హాయిగొల్పే పుష్కరస్వాదం. మీకు తప్పక ఎపిక్‌తో నోటికి సుఖవాసన. దంత శుభ్రత, తెల్లదనం, ఆరోగ్యం పొందండి.

సంపూర్ణమగు చిరమైన ఆరోగ్యమును కలిగించును

ఓరియంట్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు 43

ఎపిక్ నైలాన్ టూత్‌బ్రష్

Epic NYLON TOOTHBRUSH

ఇండియాలో మొట్టమొదటి సారిగా క్రిమిసంహారిణి అయిన హెక్సాక్లోరోఫెన్‌తో ఎపిక్ టూత్‌పేస్టును తయారుచేసిన సంస్థయే ఆరోగ్యకర మార్గాల సమన్వయం ఎపిక్ నైలాన్ టూత్‌బ్రష్ అపిత అందంగాను, గట్టిగా వుంటే రంగురంగులతో తయారుచేస్తున్నారు.

ఓరియంట్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు 43.

క్రిస్మస్ సుభాకాంక్షలు

మా వాడుకలు

క్రిస్మస్ ముందుదినం & క్రిస్మస్ విందుప్రత్యేక వంటకాలు

బుహారీ హోటల్ రోడ్

మాంసాహార వంటకములు:
* హాలెండైస్ సూప్
* స్పెషల్ రొయ్యలూ మాంసము లేక చికెన్ బిరియాని
* టర్కీ రోస్ట్, ఆపిల్ సాసేజ్
* టర్కీ బిరియాని.
* అల్మండ్ చికన్
* స్టవ్డ్ పార్ట్రిడ్జ్
* ఇటాలియన్ వెజిటేబుల్ చికెన్
* నెం. 65 చికెన్ (చాలా పేరుగలది)
* హంగేరియన్ మటన్ గౌలాష్
* క్రిస్టమస్ ప్లమ్ పుడింగ్
* నట్ అండ్ చెర్రీ ట్రైఫిల్
* మిక్స్డ్ ఫ్రూట్ కాక్ టెయిల్.

శాకాహార వంటకములు.
* టొమాటో ఆలూ కూరా
* మిక్స్డ్ వెజిటబుల్ పాలావ్
* పాపాలో సుప్రీం
* వేయించిన కేసీ, బటర్డ్ కేరట్
* స్కాంపర్డ్ సెలరీ అండ్ టొమాటో
* ఫ్రెంచ్ ఆపిల్ టార్ట్.
* ఆపిల్ పై విత్ టొమాటో
* ఫ్రెంచ్ కాలిఫ్లవర్
* పంపర్నికెల్ సలాడ్
* హాట్ ఫడ్జ్ డెట్ ఐస్‌క్రీం

బుహారీ — సెంట్రల్

మాంసాహార వంటకములు
* చికెన్ అండ్ అస్పరాగస్ సూప్
* స్టవ్డ్ టర్కీ రోస్ట్ లేక మసాలా
* గ్రిల్డ్ పార్ట్రిడ్జ్
* స్పెషల్ మొలాయిమటన్ చికెన్ బిరియాని
* స్పానిష్ స్ట్రాబెరీ చికెన్
* సవరీస్ ఆఫ్ పంటకం
* స్పెషల్ ఫ్రైడ్ చికెన్
* క్రిస్టమస్ ప్లమ్ పుడ్డింగ్

శాకాహార వంటకములు
* క్రీమ్ ఆఫ్ టొమాటో సూప్
* మిక్స్డ్ వెజిటబుల్ బిరియాని
* వెజిటబుల్ జాల్ ఫ్రేజి
* స్టవ్డ్ టొమాటో
* బట్టర్‌తో కాలిఫ్లవర్ అండ్ బీన్స్
* గ్రీన్ పీస్ ఫ్రై లేక మసాలా
* టోమాటో మకరోని — చీస్
* స్పెషల్ కస్టార్డ్ ఐస్‌క్రీమ్
* పైనాపిల్ బ్లాంకమంజి

బుహారీ — మెరీనా

మాంసాహార వంటకములు
* స్టాటింగ్ లెండ్ సూప్
* టంగ్ రోస్ట్ అండ్ ఆపిల్ సాస్
* టర్కీ ఫ్రై — మిరియంతో
* స్పెషల్ చికెన్ బిరియాని
* వెస్టర్న్ చికెన్ పిస్టా
* హైదరాబాద్ కైమా
* స్పాగటి ఎలా బొలోనీస్
* మట్టన్ ఇందాడి
* కస్టర్డ్ పుడ్డింగ్

శాకాహార వంటకములు
* ఫ్రెంచ్ ఆనియన్ సూప్
* వెజిటబుల్ మిలాసి
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* వెజిటబుల్ సూప్
* వెర్మిసెల్లి పుడ్డింగ్

బుహారీ — చైనాబజార్

మాంసాహార వంటకములు
* క్రీమ్ ఆఫ్ చికెన్ అండ్ మష్‌రూమ్ సూప్
* టంగ్ రోస్ట్ లేక మసాలా
* కాశ్మీర్ మాంసం పులావు
* చికెన్ చిల్లి ఫ్రై
* స్పెషల్ మాంసం బిరియాని
* అప్రికాట్ ఫ్లమ్ పుడింగ్

శాకాహార వంటకములు
* పిక్కెడ్ వెజిటబుల్ గ్రిల్
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* రాయిల్లవర్ పులావ్
* ఫ్రూట్ సలాడ్
* వెజిటబుల్ చిల్లి ఫ్రై
* పీకో వెజిటబుల్ — చీస్
* ట్రాపికల్ టుట్టీ ఫ్రూటీ ఐస్‌క్రీమ్

బుహారీ — ఎగ్మూర్

మాంసాహార వంటకములు
* క్రీమ్ ఆఫ్ అస్పరాగస్ సూప్
* స్టవ్డ్ టర్కీ రోస్ట్
* మొఘలాయ్ చికెన్ బిరియాని
* మటన్ పిటాటో చాప్స్
* అమెరికన్ చాప్ సూయి
* చికెన్ వూయాంగ్
* ఫ్లమ్ పుడ్డింగ్ — క్రీమ్ సిసిత

శాకాహార వంటకములు
* మష్రూమ్ సూప్
* వెజిటబుల్ మికెడ్ గ్రిల్
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* స్టవ్డ్ బ్రాడ్‌బీన్స్
* వెజిటబుల్ కాబిల్
* చీస్ అండ్ పీస్
* రాయిల్లవర్ మసాలా

బుహారీ ఇంపీరియల్ గార్డెన్ (వాల్స్ రోడ్, ఎగ్మూరు)

మాంసాహార వంటకములు
* మిక్స్డ్ ఎలాగాంట్
* అస్పరాగస్ టిప్ సలాడ్
* చికెన్ సాటెడ్ విత్ మష్‌రూమ్
* గ్రిల్డ్ పార్ట్రిడ్జ్
* టర్కీ రోస్ట్ — ఆపిల్ సాస్
* పాప్ ఫ్లమ్ పుడ్డింగ్

శాకాహార వంటకములు
* ఫ్రెంచ్ ఆనియన్ సూప్
* వెజిటబుల్ మిలాసి
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* వెజిటబుల్ సూప్
* రాయిల్లవర్ సుప్రీమ్
* పిస్తా ఫ్రూట్ ఐస్‌క్రీమ్

స్పెషల్ లంచ్ మరియు డిన్నర్ కోసం టేబుల్ రిజర్వేషన్ కొరకు ఐస్‌క్రీములు, పేస్ట్రీలు, టుట్టీ ఫ్రూటీ బ్రెడ్ కేకులు అన్ని యిటలీ అయిటములు మా బ్రాంచీలన్నింటిలో లభించును

మరిన్ని వివరాలకు మా సేల్స్ మేనేజర్ కెంపులు లోనికి మీరు వచ్చి సంప్రదించండి. వందగిలకు.

బుహారీ హోటల్స్
మద్రాసు.

"మానవ వికాసానికి సంగీతం దోహదకారి"

అరవ అఖిలభారత సంగీత అధ్యాపకుల సభ ప్రారంభిస్తూ అక్కినేని వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 24 :: అరవ అఖిల భారత సంగీత అధ్యాపకుల సమావేశాలు నిన్న సాయంకాలం యిక్కడ ప్రారంభమయ్యాయి.

మూడు రోజులపాటు జరుగనున్న యీ సమావేశాలు బషీర్‌బాగ్ కళాశాలలో ప్రత్యేకంగా వేయబడ్డ విశ్వ బిగంబరీ పాలస్కూల్ పేట నిర్మించిన సంగీతంలో రాష్ట్ర నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించబడినాయి.

ఈ సభలకు 1500 మంది ప్రతినిధులు దేశం నలు మూలల నుంచి హాజరవుతున్నారు. వీరిలో ప్రముఖులు బడేగులాం అలీఖాన్ ఎం.ఎస్. సుబ్బలక్ష్మి, కుమారి గంగూబాయి, పండిట్ అమాన్ మిశ్రా, కుమార్ గంధర్వ మున్నగువారున్నారు. వీరి కచేరీలుంటాయి.

"సంగీతాన్ని ఆనందించేటందుకు సంగీతం తెలుసు ఉండనక్కరలేదు.,, అని ప్రారంభం చేస్తూ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అన్నారు.

"సంగీతం వినేటంలో చాలా అనుభవమున్నది. మానవులలో సున్నితమైన కళాత్మక భావాలకు సంగీతం దోహదం కలుగ చేస్తుంది.,,

ప్రతినిధులకు స్వాగతం చెప్పుతూ అన్నమ సంభాగ్యక్కల్లు శ్రీ పద్మజా రావు "మా సమావేశాన్ని నిర్వహించేందుకు మాకు ప్రభుత్వం సహాయం ఇచ్చింది (గ్రాంట్) ఇచ్చినందుకు అన్నారు. "ఇటీవలి సంవత్సరాలలో, ఉపకరణాలు మరియు సంగీతానికి సంబంధించిన అన్నవి అనేక విషయాలు మారినవి అని ఆయన వివరించారు.

ఈ సంగీత అధ్యాపకుల సమావేశ మొట్ట మొదటిసారి 1952లో ఢిల్లీలో జరిగింది.

అఖిల సంఘం కార్యదర్శి ఆర్. బి. నారాయణ్ సందేశాలు చదివారు.

కుమారి సరళాదేవి (సంయుక్త కార్యదర్శి) శ్రీ అక్కినేని నాగేశ్వరరావును పరిచయం చేశారు.

శ్రీ ఎస్. బి. దేశ్‌పాండే (సంయుక్త కార్యదర్శి) వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి హాజరైనారు.

—:o:—

ఇంగీషు కూడా అవసరమే

త్రిగుణసేన్ వివరణ

బెంగుళూరు, డిసెంబరు 24 : విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రాంతీయ భాషల వినియోగాన్ని పెంచితే ఇంగ్లీషు స్థానం ఏమవుతుంది? అన్న ప్రశ్నకు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ జవాబిస్తూ 'ఇదా అదా అన్నదే సమస్య కాదని మనకి 'రెండూ అవసరమే' అని చెప్పారు.

బెంగుళూరు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

డిస్ట్రిబ్యూటర్లు కావలెను

మిక్కిలి ఆధునికమైన ఆటోమెటిక్ ప్లాంట్‌వందు "పిడివీ", ఆస్ట్రియా వారి సాంకేతిక సహకారముతో రబ్బరు చేయబడిన కొబ్బరినార దిండ్లు, సోఫాసెట్టులు, దిండ్లు, కుర్చీలు మరియు ఫర్నిచరుకు కుషనింగ్ సాధనములు, బస్ సీట్లు, ఏర్ పిల్టర్లు తయారుచేయు సైబర్ ఫోమ్ ప్రైవేట్ లిమిటెడ్, బాలయపట్నం, కన్నమూరు, వారిచేత ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రములందు జిల్లా వారీగా డిస్ట్రిబ్యూటర్లు నియమింపబడుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరములకు:
సైబర్ ఫోమ్ ప్రైవేట్ లిమిటెడ్
C/o పోస్టుబాక్సు నెం: 746, మద్రాస్—6.

క్రిస్మస్ శుభసమయము మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు

పద్మజా కమర్షియల్ కార్పొరేషన్

H. O. లబ్బీపేట : : విజయవాడ

టెలి: 4060 — గ్రామ్: 'TRACTORS'

బ్రాంచీలు: రాజమండ్రి లలితారావీధి విజయవాడ-2.

గుంటూరు. నెల్లూరు. కాకినాడ మరియు విశాఖపట్టణం.

DISTRIBUTORS FOR

హిందుస్థాన్ టెక్టార్స్ 25 H. P & 50 H.P ట్రాక్టర్లు

దమ్ము చేయుటలో ప్రసిద్ధి చెందినవి

"లిల్లీస్" ఫ్రెస్టిజ్ రిఫ్రిజిరేటర్ 4.4 cft. మరియు 6.25 cft. లలో లభించును,

"మరూలరు" వాటరు కూలర్స్.

"యిరేర్" ఎయిర్ కండిషనర్స్.

1 టన్ను మరియు 1½ టన్ను కెపాసిటీలో లభించును.

రాయల్ ఎన్‌ఫీల్డు

మోటారు సైకిల్స్ & పెంటాబిలసీ స్కూటర్స్

స్పేరు పార్టులు ఎల్లప్పుడూ దొరుకును

సర్వీసు మా ప్రత్యేకత.

NVKR'S

ఢిల్లీ-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్

జనవరి 1 నుంచి ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 24: ఒకటవ తేదీనుంచి హైదరాబాద్, ఢిల్లీల మధ్య నేరుగా జి. టి. ఎక్స్‌ప్రెస్ నడిపే ప్రతిపాదన విరమించబడిందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిన్న విద్వాంసంగా ఖండించారు.

రైల్వే సర్వీసుసంబంధాల అధికారి నిన్న ఒక ప్రకటన చేస్తూ, 1968 జనవరి 1 నుంచి ఢిల్లీ, హైదరాబాదులమధ్య నేరుగా ఎక్స్‌ప్రెస్ రైలు నడపబడుతుందని, కాచీపేట—ఢిల్లీల మధ్య డీసెల్ ఇంజన్లతో ఈ రైలు నడుస్తుందని తెలియజేశారు. కాచీపేట దగ్గర ఈ రైలును కలిపేందుకు హిందూసు, కాచీపేటలమధ్య ఒక రైలు నడుపబడుతుందని హైద్రాబాద్—ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ హైదరాబాదులో రాత్రి 11.30 గంటలకు బయలుదేరి మూడవ రోజు ఉదయం 7.30 గంటలకు ఢిల్లీ చేరుతుందని అయన అన్నారు.

న్యూఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చే ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీలో రాత్రి 8.50 గంటలకు బయలుదేరి, మూడవరోజు ఉదయం 5.50 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

—:o:—

జేడ్ బిటన్ యాత్రకు సన్నాహాలు పూర్తి

భారత అనుమతితో రష్యన్ యువకుని నిరీక్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: బ్రిటన్ ఆశ్రయం కోరిన రష్యన్ యువకుడు అజీజ్ బంగోయేవ్ బ్రిటన్‌లో ప్రవేశించడానికి అవసరమైన లాంఛనాలన్నీ పూర్తి అయినాయనీ భారత ప్రభుత్వం అనుమతిస్తే ఇక వెళ్లవచ్చునని బ్రిటిష్ హైకమిషనర్ అధికారికంగా నేడు చెప్పారు.

బ్రిటిష్ హైకమిషనర్ బార్బ్రిడ్జ్ నేటి సాయంకాలం విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్‌ను సంకలనం కావి, ఆయనకు ఈ విషయంపై బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి వివరించారు.

ఇది ఇలా వుండగా నేటికి సల్లవరోజు కూడా శ్రీ జెడు అమెరికా రాయబార కార్యాలయంలోనే ఆశ్రయం పొంది వున్నాడు.

శ్రీ జెడు యొక్క 'పిక్నిక్' సందర్శనను చేసింది. అతను బ్రిటన్ ప్రవేశించేందుకు అనుమతి పెట్టుకున్నాడు. అయితే దీన్ని రాజకీయం ఆశ్రయం అనుకోవడం అని అన్న మానిస్తున్నాడు అని కూడా అయన అన్నారు.

అయితే ప్రస్తుతం అమెరికా రాయబార కార్యాలయంలో వున్న శ్రీ జెడు అది దాటితే భారత దేశంలో వున్నట్లు అవుతుంది. అతను దేశంలోని నియమాలు నిబంధనలకు కట్టుబడి వుండవలసి వుంటుంది అని ఒక ప్రకటించారు.

—:o:—

భాషా సమస్యపై జాతీయ సదస్సు

రాజాజీ సూచన

మద్రాసు, డిసెంబర్ 24: ప్రశాంతమైన వాతావరణంలో భాషా సమస్యను గురించి పరిశీలన జరపడానికి భారత ప్రభుత్వంవారు పార్లమెంటు నొక దాని ఏర్పాటు చేయవలసిన అని శ్రీ సి. రాజగోపాలాచారి నేటి రాత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజగోపాలాచారి ఒక ప్రకటనచేస్తూ శాసనాల ద్వారా రాష్ట్రంలోని అధికారభాష అధికరణంను సవరించడానికి జరిగిన ప్రయత్నం, హిందీ, కాలర ప్రజలను సంతృప్తి పరచడంలో విఫలమైనదన్నారు. మద్రాసు మంత్రులతో చర్చలు అయినారం చేశారు.

పన్నుల వసూలు: అధికారుల బాధ్యత

—మొరార్జీ వివరణ

అహమ్మదాబాదు, డిసెంబర్ 23—నిజాయితీ గల పన్ను చెల్లింపుదారుడు అన్యాయానికిగాని, ఇబ్బందికిగాని గురికాకుండా ఉండే నిమిత్తం, పన్ను చెల్లింపు దారులకు, పరిపాలనా యంత్రాంగానికి మధ్య పరస్పర విశ్వాసంతో కూడిన వాతావరణాన్ని సృష్టించవలసి పన్నులకు సంబంధించిన అధికారులకు ఉప ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కోరారు.

ప్రత్యక్ష పన్నుల కేంద్ర సలహా సంఘం దశమ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ దేశాయ్ ఈ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో చేయబడిన వివిధ సూచనలను ప్రస్తావించి, అవి అన్ని కూడా పన్ను చెల్లింపుదారులకు కల్పించబడిన మినహాయింపు సమస్యలకు సంబంధించినవిగా అయిన పేర్కొన్నారు. ప్రభుత్వ అదాయాన్ని అభివృద్ధి పరచే మార్గాలను సూచించవలసిందిగా సంఘ సభ్యులను శ్రీ దేశాయ్ కోరారు.

వార్షిక డిపాజిట్ పథకాన్ని ప్రస్తావించి, ఆ పథకం అదాయాన్ని ప్రభుత్వ పరిధిలో ఉన్నదని ఉప ప్రధాన మంత్రి చెప్పారు.

వాటాదారులు ఇబ్బందులను తొలగించడానికి చట్టాన్ని సవరించే విషయాన్ని ప్రభుత్వం విచారించగలదని కూడా అయన హామీ ఇచ్చారు.

చట్టాన్ని వ్యాఖ్యానించడంలోగా, సిద్ధాంతీకరించడంలోగా, అదాయపు పన్ను శాఖ ఇచ్చిన అదేశాలను, పన్ను చెల్లింపుదారుల సౌకర్యంకోసం వాణిజ్య సంఘాలకు, ఇతర ప్రజా సంస్థలకు అభివృద్ధిపరిచ్చాన్ని సూచించ అయిన కోరారు.

పన్ను వసూళ్లు, సుంకాల కోసం జారీచేసిన దరఖాస్తుల పరిష్కారణ క్రమంగా జరగాలన్న సూచనను ప్రస్తావించి, అవసరమైనంగా ఉన్న కేసులను 1969 మార్చి మాసాంతంలోగా పరిష్కరించేందుకు తాయిక్కులాక్షి జరుగుతున్నదన్నారు.

శాంతియుతంగా ఉద్యమ నిర్వహణ

ప్రజలకు 14 మంది ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: నిజానా ఉద్యమంలో గాని, అందోళనలోగాని పాల్గొన్నప్పుడు శాంతియుతంగా వ్యవహరించవలసిందిగా సంబంధించిన వారికి 14 మంది పార్లమెంటు సభ్యులు నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిపై శ్రీయుతులు డి. కె. కుంటే, పెద్దపాటి విఠలనాథం, ఎ. కె. కోపాల్, పి. రామమూర్తి, ఎ. సి. కత్తార్, ఎస్. ఎం. జోషి, పిలాదేవులు, ఇ. డి. ఎస్, హేమదారువా, బలరాజపురి కలిసి ప్రభుత్వాలు సంతకాలుచేశారు.

విద్యాసంస్థలు, పార్లమెంటు, శాసనసభలు, న్యాయస్థానాల పనిచేయకుండా కాపాడవలసిందని ప్రభుత్వాలన్నులు, స్టాక్ బోర్డులు, రాకు సంబంధిస్టుల విషయంలో జోక్యం కల్పించుకోవలసిని కోరారు.

పాకిస్తాన్‌కు చైనా బుణ సహాయం

ఢాకా, డిసెంబరు 23 : పాకిస్తాన్‌కు చైనా కొత్తగా 20 కోట్ల రూపాయల వడ్డీలేని బుణం ఇవ్వడానికి సంసిద్ధత తెలిపిందని ఆర్థిక ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. అహ్మద్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. 1965లో చైనా మంజూరు చేసిన ఇరుకోట్ల డాలర్ల బుణం వలెనే ఈ కొత్త బుణం కూడా 20 సంవత్సరాలలో చైనాకు వస్తువుల ఎగుమతి ద్వారా వాపసు చెల్లించాలని అయన చెప్పారు.

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు



అధునాతన ఉక్కు సర్జీచరు.

లల్లూరాం అండ్ కంపెనీ,

హెచ్. ఎ. 11—14—3, వెంకటేశ్వరా వీధి, విజయవాడ-1.

బ్రాంచి: 1065, తిరువళ్ళువర్ సాలై, మద్రాసు—19.

లల్లూరాం ప్రొడక్టులు ఇక్కడ కూడా లభించును

శ్రీకాకుళం: మార్కెట్ ఏజన్సీస్—రాజేశ్వరరావు : రాజమండ్రి: నాగేశ్వరరావు—చల్లపల్లి : శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ స్టోర్స్—పెడన : మణి ఏజన్సీస్— ఏలూరు: మార్కెట్ ట్రేడర్స్— నెల్లూరు : శ్రీ బాలాజీ ఏజన్సీస్— కాకినాడ : సర్వాణి ఏజన్సీస్—కొత్తపల్లి : శ్రీనివాస లక్ష్మీ ట్రేడర్స్— విజయవాడ : ఎ. సోమయ్యచెట్టి అండ్ కె. సుబ్బరాయుడుచెట్టి — అమ్మలపాడు : శ్రీ లక్ష్మీ ఏజన్సీస్ — చిత్తూరు : ఎ. అర్జున్ దాస్ అండ్ సన్స్—మద్రాసు సిటీ : పరోజా ఏజన్సీస్—మధురై : లక్ష్మీ ఇంజినీరింగ్ వర్క్స్—సేలం : ఎస్. ఎల్. ఏజన్సీస్— తిరుచినాపల్లి : శేఖర్ ట్రేడర్స్ అండ్ ఏజన్సీస్—తిరువణ్ణామలై: నేషనల్ టెలిఫోనీ హార్డ్‌వేర్—ఎన్నూరు: జయహార్ ఏజన్సీస్—కోలార్ గోల్డ్‌ఫీల్డ్: కర్నాటక కార్పొరేషన్

SUVARNA

తియటి మాట

మృదువైన తియటి మాటలను ప్రేమించుచూ.
గుసగుస లాడు సమయమున వచ్చెడి
దుర్గంధ నాశనమునకు బినాకా టూత్‌పేస్ట్
క్లోరోఫిల్ లభ్యము మిచ్చుచున్నది.
లేదుపరి సంధ్యాక్షణంతయు తియగనే యుండును.

CIBA

Binaca

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor: S. ambhu Prasad, hone: Vijayawada 266 , 5426.



మీరు చాలా మంచి కానుకను కోరుకుంటారు ప్రేమకు లేక సౌమ్యతకు

కోకో మాల్టీన్ — శక్తిని తెచ్చి చేరుస్తుంది

కోకో మాల్టీన్ లేబొరేటరీస్ ప్రొపరైటర్ : గ్రేట్ లిమిటెడ్ ప్రైవేట్ లి., 46, హౌజ్ రోడ్, న్యూఢిల్లీ-1

SOUTHLAND